TGTEL/25/A0348

సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISH IN HYDERABADH | సంపుటి : 01 సంచిక : 186 | SANDESHAM TIMES | మంగళవారం 02 - 12 - 2025 | SANDESHAM TIMES TELUGU DAILY

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

# ఏపీనే నంబర్ వన్





## మరెవరూ ఇంత ఖర్చు చేయడంలేదు

### ఏలూరు జిల్లాలో 'పేదల సేవ' కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు

### ప్రజా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని వెల్లడి

### గత 18 నెలల్లో పింఛన్ల పంపిణీకే రూ.50,763 కోట్లు ఖర్చు

### కిడ్నీ వ్యాధిగ్రస్తురాలి ఇంటికి వెళ్లి పింఛన్ అందించిన ముఖ్యమంత్రి

### సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేస్తున్నామని స్పష్టీకరణ

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
ప్రజా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ప్రథమ స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గత 18 నెలల్లో కేవలం సామాజిక భద్రతా పింఛన్ల కోసమే రూ.50,000 కోట్లకు పైగా ఖర్చు చేయడమే ఇందుకు నిదర్శనమని ఆయన స్పష్టం చేశారు. సోమవారం ఏలూరు జిల్లాలో నిర్వహించిన 'పేదల సేవ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేసి, వారితో ముఖాముఖి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరులో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న నాగలక్ష్మి అనే మహిళ ఇంటికి సీఎం స్వయంగా వెళ్లారు. ఆమెకు నెలవారీ పింఛన్‌ను అందజేసి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె పిల్లలతో కాసేపు ముచ్చటించి, కుటుంబానికి ధైర్యం చెప్పారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే ఒక్క పింఛన్ల పంపిణీకే రూ.50,763 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. దేశంలో మరే రాష్ట్రం కూడా సంక్షేమం కోసం ఈ స్థాయిలో ఖర్చు చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. "మేము ఏటా రూ.32,143 కోట్ల చొప్పున ఐదేళ్లలో పింఛన్ల కోసం రూ.1.65 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం. పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రతో పాటు అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాలు కూడా ఇంత భారీ మొత్తంలో ఖర్చు చేయడం లేదు" అని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 63 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు ప్రతినెలా రూ.2,739 కోట్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. "రాష్ట్రంలో ప్రతి వంద మందిలో 13 మందికి పింఛన్లు అందిస్తున్నాం. పింఛన్లు అందుకుంటున్న వారిలో 59 శాతం మహిళలే ఉన్నారు. ఇప్పటివరకు పంపిణీ చేసిన రూ.50,000 కోట్లలో రూ.30,000 కోట్లు మహిళలకే అందాయి" అని ఆయన గణాంకాలతో సహా వివరించారు. ఈ నెల కొత్తగా 7,533 మందికి వితంతు పింఛన్లు మంజూరు చేస్తున్నామని, దీనివల్ల అదనంగా రూ.3 కోట్ల భారం పడుతుందని వెల్లడించారు. గత ఐదేళ్లలో లబ్ధిదారుడు ఒక్క నెల పింఛన్ తీసుకోకపోయినా, వారి పింఛన్‌ను రద్దు చేసేవారని చంద్రబాబు గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రెండు నెలలుగా పింఛన్ తీసుకోని 1,39,677 మందికి రూ.114 కోట్లు, మూడు నెలలుగా తీసుకోని 13,325 మందికి రూ.16 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. 1984లో టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు పింఛన్ల పథకాన్ని ప్రారంభించారని, తాము దాన్ని దశలవారీగా పెంచుతూ ప్రస్తుతం రూ.4,000 అందిస్తున్నామని

మిగతాది 2 లో...



# తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మోదీ, రాహుల్

### 8, 9 తేదీల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

### ప్రధాని మోదీ, రాహుల్ గాంధీ, ఖర్గేలకు ప్రభుత్వ ఆహ్వానం

### సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ

### క్యూర్, ప్యూర్ జోన్లతో రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

### జాతీయ నేతలను స్వయంగా కలిసి ఆహ్వానించనున్న రేవంత్ రెడ్డి

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్'కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించాలని నిర్ణయించింది. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న ఈ సదస్సుకు వారిని ఆహ్వానించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కలవనున్నారు. ఈ అంతర్జాతీయ సదస్సును విజయవంతం చేసేందుకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖులను ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం వెల్లడించింది. కేంద్ర మంత్రులు, అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలు, ఆర్థిక నిపుణులు, క్రీడాకారులు, మీడియా ప్రముఖులు, దౌత్యవేత్తలను కూడా ఈ కార్యక్రమానికి ఆహ్వానించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులతో ఒక ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేశారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సబ్యసాచి ఘోష్ ఈ కమిటీ కార్యకలాపాలను సమన్వయం చేస్తారు.

మిగతాది 2 లో...

# పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

- 20 రోజుల నుంచి 15 రోజులకు పార్లమెంటు సమావేశాల కుదింపు
- సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం కనిపించడం లేదన్న శివసేన ఎంపీ ప్రియాంక
- పార్లమెంటులో చర్చను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందన్న కాంగ్రెస్ నేత సురేంద్ర రాజ్ పుత్

**జాతీయం, సందేశం టైమ్స్ :**
పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదించడంపై ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సాధారణంగా ఈ సమావేశాలు 20 రోజులు జరుగుతాయి. అయితే, ఈసారి 15 రోజుల పాటు మాత్రమే జరగనున్నాయి. నేటి నుంచి ఈ నెల

మిగతాది 2 లో...



# నిమ్మల ఒకప్పుడు మండలస్థాయి నేత

### గ్రామ, మండల స్థాయి నేతలు రాష్ట్ర నాయకులుగా ఎదగాలన్నదే టీడీపీ సిద్ధాంతమని వెల్లడి

### గత ఐదేళ్ల వైసీపీ రాక్షస పాలనను ప్రజలకు గుర్తుచేయాలన్న లోకేశ్

### మనం ఒక సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని మర్చిపోవద్దని సూచన

### ప్రజల మనసులు గెలుచుకుని, ప్రభుత్వ పథకాలను వివరించాలని పిలుపు

### పార్టీయే అత్యున్నతం, నేతలంతా ఐక్యంగా పనిచేయాలని దిశానిర్దేశం

**ఆంధ్రప్రదేశ్, సందేశం టైమ్స్ :**
గ్రామ, మండల స్థాయి అధ్యక్షులు భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి నేతలుగా, మంత్రులుగా ఎదగాలన్నదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతమని,

మిగతాది 2 లో...



# రైతుబంధు, రుణమాఫీపై కుట్ర

### రేవంత్ సర్కార్ రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని హరీశ్ విమర్శ

### రైతుబంధును ఒకే పంటకు కుదించే కుట్ర చేస్తున్నారని మండిపాటు

### సోయా, మక్క రైతుల ఖాతాల్లో 48 రోజులైనా డబ్బులు జమ కాలేదని ఆరోపణ

**తెలంగాణ, సందేశం టైమ్స్ :**
మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు తెలంగాణ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటల కొనుగోలు వంటి అన్ని అంశాల్లోనూ రేవంత్ రెడ్డి సర్కార్ విఫలమైందని, రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు మూడు

మిగతాది 2 లో...



## ఏపీనే నంబర్ వన్



చెప్పారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, ప్రతినెలా ఒకటో తేదీనే పింఛన్ ఇవ్వడాన్ని బాధ్యతగా తీసుకున్నామని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి చిన్నారికి ఏటా రూ.15,000 ఆర్థిక సహాయాన్ని 'తల్లికి వందనం' పథకం కింద అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 'సూపర్ సిక్స్' పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని అన్నారు. విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే ప్రజలు కూటమికి చారిత్రాత్మక తీర్పు ఇచ్చారని తెలిపారు. "దీపం-2 కింద ఏటా 3 సిలిండర్లను ఉచితంగా అందిస్తున్నాం. ఇప్పటివరకు 2.85 కోట్ల సిలిండర్లను ఉచితంగా అందించాం. ఇందుకోసం రూ.2,104 కోట్లు ఖర్చు చేశాం. 'స్త్రీ శక్తి' పథకం కింద నేటి వరకు 25 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం" అని చంద్రబాబు వివరించారు. ఈ సందర్భంగా జనాభా సమతుల్యత ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. జనాభా క్షీణించడం ఆందోళన కలిగించే విషయమని, జనాభా సమతుల్యత దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపడానికి సహాయపడుతుందని అభిప్రాయపడ్డారు.

## పార్లమెంట్ సమావేశాలు కుదించడంపై ప్రతిపక్షాల ఆగ్రహం

19 వరకు సమావేశాలు జరగనుండగా, ఇందులో నాలుగు రోజులు సెలవులు ఉన్నాయి. శీతాకాల సమావేశాలను కుదించడంపై శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు చేశారు. పార్లమెంట్ సమావేశాలను సజావుగా జరిపే ఉద్దేశం అధికార పక్షానికి ఉన్నట్లు కనిపించడం లేదని ప్రియాంక చతుర్వేది అన్నారు. అహంకారంతో ప్రతిచోట అధికారం నిలుపుకుంటామనే భావన వారిలో కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పార్లమెంటరీ విధానాలను అనుసరించాల్సిన అవసరం లేదని వారి అభిప్రాయంగా కనిపిస్తోందని అన్నారు. కేవలం 15 రోజులలో 13 బిల్లులు తీసుకురావాలని చూస్తున్నారని, అంటే వీటిపై సరైన చర్చ జరగాలని వారు కోరుకోవడం లేదని అన్నారు. నిరసనల మధ్య ఈ బిల్లులను ఆమోదించాలని చూస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జాతీయ అధికార ప్రతినిధి సురేంద్ర రాజ్‌పుత్ కూడా శీతాకాల సమావేశాలను కుదించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పక్షం పార్లమెంటులో చర్చను అణచివేయాలని చూస్తోందని విమర్శించారు. పార్లమెంటు సమావేశాలు ప్రజల కోసం నిర్వహిస్తారని, ప్రతిపక్షాలు ప్రజల తరఫున గళం విప్పడానికి అవకాశం ఉండాలని అన్నారు. పార్లమెంటులో ప్రజా సమస్యలను ప్రస్తావించడానికి, ప్రశ్నించడానికి ప్రతిపక్షానికి లోక్ సభ స్పీకర్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి, ఎన్డీయే ప్రభుత్వం అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలను నిలువరించడం ద్వారా సభను అడ్డుకునే ప్రయత్నాలు చేయవద్దని కోరారు. ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సభలో చర్చకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. శీతాకాల సమావేశాలను కుదించడం చూస్తుంటే ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పించుకున్నట్లుగా కనిపిస్తోందని కాంగ్రెస్ ఎంపీ శుఖ్‌దేవ్ భగత్ అన్నారు. జవాబుదారీతనం లేకుండా ప్రభుత్వం ప్రవర్తిస్తోందని మండిపడ్డారు.

## రైతుబంధు, రుణమాఫీపై కుట్ర

పంటలకు రైతుబంధు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు దానిని ఒకే పంటకు కుదించేందుకు కుట్ర చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సుమారు 70 లక్షల ఎకరాల్లోని దీర్ఘకాలిక పంటలకు నగదు ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. సోయా, మక్క పంటలను కొనుగోలు చేసిన 48 గంటల్లో డబ్బులు వేస్తామని చెప్పి, 48 రోజులు గడిచినా రైతుల ఖాతాల్లో జమ చేయలేదని విమర్శించారు. గత యాసంగికి సంబంధించిన రూ.1,150 కోట్ల సన్న వడ్ల బోనస్‌ను కూడా వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డి జిల్లాపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించిన సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను ఈ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. ఈ ప్రాజెక్టుల పనులు వెంటనే ప్రారంభించకపోతే, త్వరలోనే తాను పాదయాత్ర చేపడతానని హెచ్చరించారు. నారాయణఖేడ్‌లో 8 కొత్త చెరువులకు భూసేకరణ పూర్తయినా పనులు మొదలుపెట్టలేదని, దీనిపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పాలని కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అనంతసాగర్, సిర్గాపూర్‌లలో జరిగిన మల్లన్న జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సందర్భంగా హరీశ్‌రావు ఈ వ్యాఖ్యలు చేశారు.

## తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు మోదీ, రాహుల్



ఇప్పటికే వివిధ రంగాలకు చెందిన 4,500 మందికి ఆహ్వానాలు పంపగా, 1,000 మంది తమ రాకను ధ్రువీకరించారని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. ఈ సదస్సులో 'తెలంగాణ రైజింగ్ 2047' పేరుతో రూపొందించిన విజన్ డాక్యుమెంట్‌ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. గడిచిన అనుభవాలను పాఠాలుగా తీసుకుని, భవిష్యత్ తరాల కోసం ఈ దార్శనిక పత్రాన్ని సిద్ధం చేశామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నీతి ఆయోగ్, ఐఎస్‌బీ వంటి సంస్థల సహకారంతో ఈ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు. రాష్ట్రాన్ని మూడు భాగాలుగా విభజించి అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు 'కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ' (%జఖ=జు%)ని ప్రోత్సహించనుంది. అలాగే, ఔటర్ రింగ్ రోడ్డు బయట ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు పరిధిని 'పెరి అర్బన్ రీజియన్ ఎకనామిక్' (%ూఖ=జు%) జోన్‌గా అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రణాళికలో భాగంగా మూసీ సుందరీకరణ, మెట్రో రైలు విస్తరణ, భారత్ ఫ్యూచర్ సిటీ, గ్రీన్‌ఫీల్డ్ హైవే, బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులు ఉన్నాయి.

# నిమ్మల ఒకప్పుడు మండలస్థాయి నేత




విధానమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల మనసులు గెలుచుకునేలా పనిచేయాలని, స్థానిక ప్రజలతో బలమైన అనుబంధం పెంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతీ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, ఐక్యంగా ముందుకు సాగాలని దిశానిర్దేశం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల కోసం ఏర్పాటు చేసిన శిక్షణా తరగతుల్లో భాగంగా నిర్వహించిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీని ఒక విశ్వవిద్యాలయంతో పోల్చారు. ఇక్కడ కష్టపడి పనిచేసే వారికి ఉన్నతమైన అవకాశాలు వస్తాయని హామీ ఇచ్చారు. "2012లో మంత్రి నిమ్మల రామానాయుడు ఒక మండల పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. ఈ రోజు ఆయన మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే నాయకులు ఎమ్మెల్యేలుగా, మంత్రులుగా, ఉప ముఖ్యమంత్రులుగా ఎదగాలి. పార్టీ లేకపోతే మనకు గుర్తింపు లేదు. ఈ విషయాన్ని ఎవరూ విస్మరించకూడదు. పార్టీయే సుప్రీం" అని ఆయన ఉద్ఘాటించారు. పార్టీలో ఏవైనా చిన్న చిన్న సమస్యలుంటే సర్దుకుపోవాలని, అలక వీడి ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ఏదైనా నిర్ణయం తీసుకున్న తర్వాత ప్రతీ ఒక్కరూ దాన్ని తు.చ. తప్పకుండా పాటించాలన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలన ఎంత రాక్షసంగా ఉందో ప్రజలందరూ చూశారని లోకేశ్ గుర్తుచేశారు. "మనం ఒక సైకోతో పోరాడుతున్నామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. గతంలో ఒక్క అనంతపురం జిల్లాలోనే 67 మంది టీడీపీ కార్యకర్తలను దారుణంగా హత్య చేశారు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. అందరం ఒకే లక్ష్యంతో పనిచేస్తేనే విజయాలు సాధిస్తాం" అని ఆయన అన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జ్‌లతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. "అహంకారం వద్దని ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. మనం ఎదిగేకొద్దీ ఒదిగి ఉండాలి. ప్రజల హృదయాలను గెలుచుకోవాలి" అని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని లోకేశ్ ఆదేశించారు. ముఖ్యంగా, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా పెన్షన్లను రూ. 4,000కు పెంచిన విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. తాను వారంలో ఒకరోజు పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉంటానని, నేతల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ప్రతిఒక్కరూ 'మై టీడీపీ' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని, పార్టీ కార్యక్రమాల సమన్వయం ఇకపై యాప్ ద్వారానే జరుగుతుందని తెలిపారు. "కష్టపడకుండా ఫలితం రాదు. నేను పాదయాత్ర చేయడం వల్లే ఈ స్థాయికి వచ్చాను. మీరందరూ కష్టపడితేనే పార్టీకి, మీకు మంచి భవిష్యత్తు ఉంటుంది" అని మంత్రి లోకేశ్ దిశానిర్దేశం చేశారు. ఈ శిక్షణా తరగతులకు సుమారు వంద మంది మండల స్థాయి నాయకులు హాజరయ్యారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, పలువురు సీనియర్ నేతలు వారికి పార్టీ సిద్ధాంతాలు, బాధ్యతలపై మార్గనిర్దేశం చేశారు.


# హెూంమంత్రి అనిత రాజీనామా చేయాలి

**గన్నవరం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి..**



**గన్నవరం సందేశం టైమ్స్** గంజాయి మాఫియా డ్రగ్స్ మాఫియా ని అరికట్టాలి ప్రజల ప్రాణాలు కాపాడాలని, ప్రజల్ని చైతన్యవంతులు చేస్తున్న ఉద్యమకారుడు దళితుడు కే.పెంచలయ్యను పట్టపగలు హత్య చేసిన కూడా రాష్ట్ర ముఖ్యమంత్రి, హెూంమంత్రి కనీసం ఖండించక పోవడం, స్పందించకపోవడం ఈ ప్రభుత్వానికి గంజాయి మాఫియా అరికట్టడంలో ఉన్న వీరి శ్రద్ధ ఏమిటో రాష్ట్ర ప్రజలకు అర్థం అవుతుందని, నైతిక బాధ్యత వహించి వెంటనే హెూంమంత్రి అనిత రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నాను అని గన్నవరం మండలం జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి డిమాండ్ చేశారు. వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్ మాఫియాని అరికడుతామని అంతం చేస్తామని, హామీ ఇచ్చిన కూటమి పార్టీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి డ్రగ్స్ బ్లేడ్ బ్యాచ్ ఆగడాలతో హత్యలు దౌర్జన్యాలు మితి మీరుతున్నాయని ప్రజలు బయటికి వచ్చి స్వేచ్ఛగా జీవించేందుకు భయపడుతున్నారని ఆమే ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల యువత భవిష్యత్తు డ్రగ్స్ గంజాయి మాఫియా చేతిలో నాశనం అవుతూ సమాజంలో అశాంతి కారణవ ంవుతున్నాయని ఆమె తెలిపారు. వీటి మూలాలను వీటి కారకులని ప్రభుత్వం చిత్తశుద్ధితో అరికట్టి ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలచి ఉన్నా వీరు వారిని హారికట్టటంలో పూర్తిగా విఫలమయ్యారు. ప్రభుత్వానికి ఏ మాత్రం అయినా చిత్త సుద్ధి ఉంటే పెంచలయ్య ను హత్య చేసిన కుట్ర దారులను పాత్రధారులను కఠినంగా శిక్షించి ఉద్యమకారులకు రక్షణ కల్పించాలని, అలాగే డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో మాఫియా చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన పేద దళిత కుటుంబానికి చెందిన కే పెంచలయ్య కుటుంబాన్ని సోషల్ వెల్ఫర్ జి ఓ నెంబర్ 95 ప్రకారం ప్రభుత్వం ఆదుకోవాలని వారి ఇద్దరి బిడ్డలకు పూర్తి విద్య అందించాలి, వారి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి, భూమి కల్పించాలి, 50 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి అని డిమాండ్ చేస్తున్నాను అని ఆమే అన్నారు.

## శ్రీనివాసరావు ను అభినందిస్తున్న జనసేన నాయకులు..



**భట్టిప్రోలు సందేశం టైమ్స్** ఆంధ్రప్రదేశ్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన కళ్యాణం శివ శ్రీనివాసరావు ను జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం లు అభినందనలు తెలియజేశారు. సోమవారం శివ శ్రీనివాసరావు కార్యాలయంలో అనూరాధ తిరుమల శ్రీవారి చిత్రపటాన్ని ఆయనకు అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలియపరిచారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆమె కోరారు.



## పిఎసిఎస్ సొసైటీని సందర్శించిన ఎమ్మార్వో సురేష్

**ఉయ్యూరు, డిసెంబర్01, సందేశం టైమ్స్** ఉయ్యూరు మండలం ముదునూరు పిఏసిఎస్ సొసైటీని సందర్శించిన ఉయ్యూరు తాసిల్దార్ సురేష్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ యతేంద్రులు, ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ సీఈఓ శ్రీనివాస్, గుడివాడ టైమ్స్ ఎడిటర్, బాపట్ల సుధీర్, సొసైటీ టిఏ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ

- పేదల సేవలో కూటమి ప్రభుత్వం
- తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



**కందుకూరు, డిసెంబర్ 01 (సందేశం టైమ్స్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతినెల 1వ తేదీ గ్రామ సచివాలయం సిబ్బందితో "పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ" కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరుగుతుందని, దానిలో భాగంగా సోమవారం డిసెంబర్ నెలకు సంబంధించి కందుకూరు మండలం , పందలపాడు గ్రామంలో గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లు పంపిణీ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోషే మాట్లాడుతూ.. పేదలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే సాధ్యపడుతుందని మోషే గుర్తుచేశారు. పెన్షన్ లు పంపిణీ కార్యక్రమంలో గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ చిత్తారి ఆదిలక్ష్మి , అంగన్వాడీ వర్కర్ రేపూరి శశికళ, కందుకూరు నియోజకవర్గం తెలుగుయువత కార్యదర్శి వర్ల జోసఫ్ కిషోర్ , బూత్ కన్వీనర్ వర్ల రాజేష్ బాబు , గోచిపాతల ఏసురత్నం , వర్ల ప్రేమనాధం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న : టీడీపీ యువ నాయకులు రామసుబ్బారెడ్డి



**కాశినాయన, డిసెంబర్ 01 (సందేశం టైమ్స్):** కాశినాయన మండల పరిధిలోని గొంటువారిపల్లెలో బద్వేల్ టీడీపీ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, బద్వేల్ టీడీపీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి అదేశాల మేరకు టీడీపీ యువ నాయకులు రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో పేదల సేవలో మంచి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా సోమవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ సిబ్బందితో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం ప్రతి నెల 1 వ తేదీనే సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు అందేలా చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంలో పెన్షన్ లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమములో టీడీపీ యువనాయకులు వేములకోట బాదుల్లా, విక్రమ్, వేములకోట పెద్ద శీలయ్య, పాణ్యం బాలహుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేద్దాం

ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి.



**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 1డిసెంబర్ మెదక్ జిల్లా** గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు ప్రతి ఓటరు, ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఎన్నికల నిబంధనలు పాటించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారు విజ్ఞప్తి చేశారు. మెదక్ జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... గ్రామాల్లో గొడవలు, గుంపుల తగాదాలు, ఉద్రిక్తతలకు దారితీసే చర్యలు పూర్తిగా నివారించాల్సిన అవసరం ఉందన్నారు. అభ్యర్థులు, పార్టీ చిహ్నాలపై వాదనలు, ప్రేరేపించే వ్యాఖ్యలు చేయరాదని తెలిపారు. ఎవరినైనా బెదిరించి ఓటు వేయమని ఒత్తిడి చేయడం నేరమని, డబ్బు, మద్యం, ఉచితాలు ఇచ్చి ఓటర్లను ప్రభావితం చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మద్యం నిల్వ, పంపిణీ, వినియోగం కనిపిస్తే వెంటనే కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రాణహాని కలిగించే ఆయుధాలు తీసుకురావడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం అనుమతి లేకుండా లౌడ్‌స్పీకర్ల వినియోగం, గోడలపై పోస్టర్లు అతికించడం, ప్రభుత్వ లేదా ప్రజల ఆస్తుల ధ్వంసం చేయడం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలింగ్ రోజు ఓటర్లు క్యూలో ప్రశాంతంగా నిలబడి ఓటు వేయాలని, పోలింగ్ బూత్‌లో మొబైల్ ఫోన్‌లు తీసుకురావడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియాలో పుకార్లు, నకిలీ వార్తలు షేర్ చేయడం ప్రమాదకరమని వారి నిఘా ఉంటుందని అన్నారు. ఏవైనా అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. మీ ఓటు మీ హక్కు, స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేయలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పెద్దారెడ్డిపేట సర్పంచ్‌గా కుమ్మరి అనుసుజ నామినేషన్



**సందేశం టైమ్స్ : అందోల్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదల చేసిన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ పదవికి కుమ్మరి అనుసుజ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ తో పాటు గ్రామంలోని వార్డు సభ్యులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమ్మరి పోలీస్ సతీష్, ఎర్ర మల్లేశం, చోటే సబ్ తదితరులు పాల్గొన్నారు.

## జోగిపేటలో అనిల్ స్మారక కబడ్డీ టోర్నీ విజయవంతం



**సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 1సంగారెడ్డి జిల్లా** జోగిపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో గత రెండు రోజులుగా నిర్వహించిన అనిల్ స్మారక అందోలు తాలుకలుస్తాయి కబడ్డీ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. మొత్తం 32 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో జోగిపేటకు చెందిన అనిల్ ఫ్రెండ్స్ జట్టు మొదటి స్థానాన్ని సాధించగా, న్యూ రాక్ స్టార్ (అందోలు) జట్టు రెండో స్థానంలో నిలిచింది. విజేతలకు బహుమతుల ప్రదానోత్సవంలో మాజీ కౌన్సిలర్ చిట్టబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ“గెలుపో ఓటమో క్రీడల్లో సహజం. ఓటమిని నిరుత్సాహంగా కాకుండా, ముందుకు సాగేందుకు ప్రేరణగా తీసుకోవాలి” అని సూచించారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని గుర్తుచేశారు. కబడ్డీ క్రీడను గత కొంతకాలంగా కోచ్‌గా మార్గనిర్దేశనం చేస్తూ అభివృద్ధి చేస్తున్న జుట్టు వరప్రసాద్ సేవలను ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ మైదానంలో నేర్చుకున్న పలువురు క్రీడాకారులు జిల్లా, జాతీయ స్థాయికి చేరడం గర్వకారణమని పేర్కొన్నారు.

## రెండవ రోజు జోరుగా నామినేషన్ల పర్వం





**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 1డిసెంబర్** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భాగంగా సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలో సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ల రెండో రోజు జోరుగా కొనసాగింది. పంచాయతీ ఎన్నికల్లో తగ్గేదే లేదంటూ పలు పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్ రెండవ రోజు సోమవారం నాడు ఆందోల్ మండలం జోగిపేట ఎంపీడీవో కార్యాలయం లో ఎన్నికల అధికారులకు బరిలో నిలిచిన సర్పంచ్ అభ్యర్థులు 74 మంది కాగా.. వార్డ్ సభ్యులుగా 268 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

# పత్రికల్లో ‘ఇంప్రింట్ లైన్’ తప్పనిసరి

# పి.ఆర్.పి చట్టం 2023 ప్రకారం కీలక నిబంధన

**సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక న్యూస్ రిపోర్ట్** పత్రికా పారదర్శకతను పెంచేందుకు, బాధ్యతాయుతమైన జర్నలిజం కోసం Press and Registration of Periodicals Act, 2023 పి.ఆర్.పి చట్టం – 2023)లోని ముఖ్య నిబంధనలను భారత ప్రెస్ రిజిస్ట్రార్ జనరల్ (PRGI) స్పష్టంగా పేర్కొంది. ఏ వార్తాపత్రిక లేదా పిరియాడికల్‌ను ప్రచురించినా అందులో “ఇంప్రింట్ లైన్” తప్పనిసరిగా ముద్రించాలని ఆదేశాలు జారీ చేసింది.

**ఇంప్రింట్ లైన్ అంటే ఏమిటి?** పత్రిక చివరి పేజీ లేదా నిర్దిష్ట స్థానంలో యాజమాన్య, నిర్వహణ వివరాలు చెబుతూ ముద్రించే లైన్‌ను “ఇంప్రింట్ లైన్” అంటారు.




ఇందులో తప్పనిసరిగా ఉండాల్సిన 5 వివరాలు:

1. ముద్రకుడి పేరు (Name of the Printer) - పత్రికను ఎవరు ముద్రిస్తున్నారు
2. సంపాదకుడి పేరు (Name of the Editor) - పత్రికకు ఎడిటర్ ఎవరు
3. ప్రచురణకర్త పేరు (Name of the Publisher) - పత్రికను అధికారికంగా ప్రచురిస్తున్న వ్యక్తి/సంస్థ
4. ముద్రణ స్థలం (Place of Printing) - పత్రిక ముద్రితమవుతున్న ప్రదేశం
5. ప్రచురణ స్థలం (Place of Publication) - పత్రిక అధికారికంగా విడుదలవుతున్న ప్రదేశం

పి.ఆర్.పి చట్టం ప్రకారం ఈ వివరాలు పాఠకులకు స్పష్టంగా కనిపించేలా ఉండాలని, వీటిని పాటించని ప్రచురణలకు చట్టపరమైన చర్యలు ఉండే అవకాశం ఉందని అధికారులు సూచించారు. పత్రికా జగత్తులో పారదర్శకత, బాధ్యత, విశ్వసనీయతను బలోపేతం చేయడమే ఈ నిబంధనల ప్రధాన ఉద్దేశమని పి.ఆర్.పి పేర్కొంది.

# జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట, డిసెంబర్ 1 (పత్రికా ప్రతినిధి)** జిల్లాలో జరుగుతున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు మరియు ప్రజలు సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. మోతే గ్రామ పంచాయతీ, రాఘవపురం, చివ్వేంల మండలం బండమీది చందుపట్ల గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను ఆయన సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆర్‌ఓలకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని 8 మండలాల్లో రెండో విడతగా మొత్తం 181 సర్పంచ్, 1628 వార్డు సభ్యుల స్థానాలకు 49 నామినేషన్ కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరణ జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. మంగళవారం రెండో విడత నామినేషన్లకు చివరి రోజని, అభ్యర్థులు ఆలస్యం చేయకుండా ముందుగానే నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ కేంద్రంలో ఉన్న అభ్యర్థులకు టోకెన్లు ఇచ్చి నామినేషన్లు స్వీకరించనున్నట్టు వివరించారు. పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని, కొత్త అకౌంట్ తప్పని పరిస్థితుల్లో స్క్రూటిని వరకు బ్యాంకు ఖాతా వివరాలు సమర్పించాలని సూచించారు. అలాగే మూడో విడతలో నామినేషన్ వేయాలనుకునే వారు ముందుగానే కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాలని, దీంతో నామినేషన్ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు. మొదటి విడతలో స్వీకరించిన నామినేషన్ల స్క్రూటిని పూర్తయిందని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే ఆర్డీఓను ఆశ్రయించి అప్పీల్ దాఖలు చేయవచ్చని కలెక్టర్ చెప్పారు. పర్యటనలో కలెక్టర్ వెంట తహసీల్దార్లు వెంకన్న, చంద్రశేఖర్, ఎంపీడీఓలు ఆంజనేయులు, సంతోష్‌కుమార్, ఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో గ్రామపంచాయతీ ఎన్నికల బాధ్యతలు నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి: కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట, డిసెంబర్ 1:** గ్రామ పంచాయతీ ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు పూర్తిగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లాకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం సూర్యాపేట సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఫేజ్%–××% రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని వారు కీలక సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన దగ్గర నుండి ఫలితాలు ప్రకటించే వరకు మొత్తం బాధ్యత రిటర్నింగ్ అధికారిపైనే ఉంటుందని అన్నారు. అభ్యర్థుల రోజువారీ ఎన్నికల ఖర్చులను పరిశీలించడం, వివరాలు ఇవ్వనివారికి నోటీసులు జారీ చేయడం రిటర్నింగ్ అధికారుల అధికార పరిధిలో ఉందని చెప్పారు. తదుపరి, పోలింగ్ మెటీరియల్ పంపిణీ, పోలింగ్ స్టేషన్ ఏర్పాట్లు, ఓటర్లకు ఫోటో ఓటర్ స్లిప్స్ పంపిణీ, పోలింగ్ సిబ్బంది నియామకం, పోలింగ్ రోజు పర్యవేక్షణ వంటి అంశాలలో ఖచ్చితత్వం పాటించాలని సూచించారు. ఏవైనా ఆకస్మిక పరిస్థితులు ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే, కౌంటింగ్ ప్రదేశం ఏర్పాటు, స్ట్రాంగ్ రూమ్ భద్రత, పోలీస్ బందోబస్తు, పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ, ఉప సర్పంచ్ ఎన్నిక, ధృవపత్రాల పంపిణీ, ఎన్నికల వ్యయంపై పర్యవేక్షణ వంటి ముఖ్య బాధ్యతలను చెక్‌లిస్ట్ ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. “ఎన్నికల ప్రక్రియలో ఏ చిన్న పొరపాటు జరిగినా ప్రజల్లో ఎన్నికలపై నమ్మకం తగ్గిపోతుంది. కాబట్టి సూర్యాపేట జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను విజయవంతం చేయడం మీ అందరి బాధ్యత” అని కలెక్టర్ తెలిపారు.



ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిపిఓ యాదగిరి, డీఆర్‌డీఏ పీడి వి. వి. అప్పారావు, డీఎఫ్ఓ సతీష్, ట్రైనర్లు రమేష్, వెంకటేశ్వర్లు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు పింఛను సౌకర్యం కల్పించాలి




## ఏపీడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్

**నరసన్నపేట:** రాష్ట్రంలో జర్నలిస్టులకు పింఛను సౌకర్యం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యుజేఎఫ్)రాష్ట్ర కార్యదర్శి కొంక్యాన వేణుగోపాల్ డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ నరసన్నపేట నియోజకవర్గ స్థాయి సమావేశం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన వేణుగోపాల్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా మీడియా రంగంలో సేవలందిస్తుస్తూ 50 ఏళ్లు నిండిన వారికి పింఛను సౌకర్యం దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని, ఇదే విధానం ఆంధ్రప్రదేశ్‌లో కూడా అమలు చేయాలని కోరారు. నేషనల్ ఎలియన్స్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ఏజే) జాతీయ కార్యవర్గ సభ్యులు సత్తారు భాస్కరరావు మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తి నైపుణ్యత పెంపొందించుకోవడంతో పాటు సమాజహితమైన వార్తలు అందించాలన్నారు. వెటర్న్ జర్నలిస్టులకు పింఛను, గౌరవవేతనం, అక్రిడేషన్ల కోసం ఏపీడబ్ల్యుజేఎఫ్ పోరాటం సాగిస్తుందన్నారు. డెస్క్ జర్నలిస్ట్ ఫోరం (డీజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డేపల్లి ప్రసాదరావు మాట్లాడుతూ వృత్తి విలువలను కాపాడే దిశగా ఏపీడబ్ల్యుజేఎఫ్ పనిచేస్తుందని, డెస్క్ జర్నలిస్టులకు అక్రిడేషన్ల కోసం పోరాడి దశాబ్ధకాలం క్రితమే విజయం సాధించామన్నారు. ఏపీడబ్ల్యుజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు, నరసన్నపేట ప్రెస్‌క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు సదాశివుని కృష్ణ మాట్లాడుతూ ఏపీడబ్ల్యుజేఎఫ్ ఆవిర్భావం నుంచి జర్నలిస్టుల హక్కులు కోసం పోరాడుతూనే ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించేందుకు సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఏపీడబ్ల్యుజేఎఫ్ నాయకులు, నరసన్నపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గంగు మన్మధరావు అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పి.వి.ఎస్.మూర్తి, శరత్‌బాబు, ఎస్.ఎస్.భాస్కరరావు, ఎన్.టి.వి.మధుసూదనరావు, సత్యనారాయణ, డి.గిరిధర్, యాబాజి రాము, కరణతో పాటు పోలాకి, నరసన్నపేట, సారవకోట, జలుమూరు మండలాలకు చెందిన పాత్రికేయులు పాల్గొన్నారు.

**నూతన కార్యవర్గం ఎన్నిక...** సమావేశం అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు సదాశివుని కృష్ణ, గౌరవాధ్యక్షులు గురుగుబిల్లి నరసింగరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా గంగు మన్మధరావు, నిర్వాహక అధ్యక్షులుగా తండ్యేల జనార్ధనరావు, ఉపాధ్యక్షులుగా సారవకోట విశ్వేశ్వరరావు, నెయ్యిల నారాయణరావు, కార్యదర్శిగా పంగ వెంకటరమణ, సంయుక్త కార్యదర్శులుగా మెట్ట శరత్, గిరిధరరావు, ట్రెజరర్‌గా నెయ్యిల మధుసూదనరావు, గౌరవ సలహాదారులుగా భమిడిపాటి గౌరీశంకర్ ఎన్నికయ్యారు

## దోస్తు మేరా దోస్తు

**సందేశం టైమ్స్ :** "ఎందరో మిత్రులు అందరికీ జోహార్లు."జీవనయానంలో మిత్రుల జ్ఞాపకాలు చెదిరిపోనివి. కలసి నడిచింది కొంతకాలమైనా మదిలో నిరంతరం మరచిపోలేని తీపిగురుతులు. ఉద్యోగ పర్వంలో మొట్టమొదట రేణిగుంటలో కలసి పనిచేసిన ఆ రోజులు మళ్ళీమళ్లీ ఆ తీపి తలపులతో నిండిపోయాయి.సినిమా రంగ జ్ఞానంలో మేటి అండా రామారావు. పదవీ విరమణ తరువాత కరోనా సమయంలో ఆదోనిలో కన్నుమూయడం తీరని బాధను కలిగించింది.వెటరన్ జర్నలిస్టుల యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మణికుమార్ స్వంత బాధలను తట్టుకోలేక బద్వేల్ లో చావును ఆహ్వానించడం అత్యంత దారుణం. మంచి మిత్రుడు సాహితీ,సినీ,పుస్తక ప్రియుడు,తోపుదు బండి సాదిక్ గుండెపోటుతో అందరికీ శోకం మిగిల్చాడు. సహచరులు సదూం, తాడేపల్లి రామకృష్ణ, సీఆర్ నాయుడు, గోపాల్ రెడ్డి,సుధాకర్ రెడ్డి,ఆర్టిస్ట్ వీరభద్రరావు,గన్నీ,ఆచారి,రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మేనేజర్ నరేంద్రరెడ్డి,న్యూస్ ఎడిటర్స్ బ్రహ్మానందరెడ్డి,గోపీ వీరందరూ తిరుపతి ఉదయంలో కలసి పనిచేసిన మిత్రులు,సహచరులు, గురువులు అన్నీ.వారిని కాలం తీసుకు వెళ్లింది. వారి స్మృతులు ఏదో సందర్భంలో గుర్తుకువస్తునే ఉంటాయి. విజయవాడ ఉదయంలో కలసి పని చేసిన మిత్రులు ఆంధ్రజ్యోతి వీక్లీ సంపాదకుడు త్రిపురనేనిశ్రీనివాస్, పుల్లారావు, దయానందరాజు, ఆర్టిస్టు రవి తదనంతర కాలంలో అకాల మరణం తీరని బాధను మిగిల్చింది.ఉదయం మూతతో నిరసనగా నిరాహారదీక్షలు ధర్నాలు విఫల ప్రయత్నాలుగా మిగిలాయి. తరువాత స్క్రీన్ ప్రింటింగ్ రవి,సత్యనారాయణ, కట్టర్ లతో కలసి పెట్టడం,దాన్ని వినోద్ టాకీస్ సందులోకి మార్చడం మరో జర్నీగా నడిచింది. అనంతపురం వార్తలో మిత్రులు బళ్లారి శివన్నారాయణ,వార్త కాశీపతి, నారాయణరెడ్డి, మేనేజర్ ముసాదిక్, శంకర్ లాంటి మిత్రులతో గడిపిన రోజులు మరువలేం.కాశీపతిగారితో గడిపిన రోజులు, అనంతనేత్రం ప్రచురణ ఎంతో నేర్పాయి.రిపోర్టర్ నారాయణ రెడ్డి అకాల మరణం చాలా బాధ వేసింది.ముసాదిక్ గారి సహకారం,శంకర్ తో కలసి కాళేశ్వరస్వామి వద్ద ప్రచురణ లు తేవడం మరువలేని గుర్తులు.అలాగే పరిటాల రవి ని కలవడం, ఇంటర్వ్యూ మరచిపోలేని అనుభవం. అనంతపురంలో ఇంటింటికీ తిరిగి సర్క్యులేషన్ పెంచడం మరో అనుభవం. గిరీష్ సంఘీతో సమావేశాలు, జిల్లాలో విస్తృత పర్యటనలు, మార్కండేయులు, భోగేశ్వరరెడ్డిలతో కలసి చేసిన ట్రిప్ లు మరచిపోలేని తీపి గుర్తులు. హైదరాబాద్ ఆంధ్రజ్యోతిలో కలసి పనిచేసిన మిత్రులు వివేకానంద,మురళి తదితరులతో పాటు గుర్తుకురాని సహచరులు ఎందరో ఈ లోకాన్ని వీడిపోయారు. అలాగే నా విడయవాడ చిన్ననాటి స్నేహితులు పవన్,మండలి నరసింహారావు,మాజేరుఇత్రులు బుల్లియ్య, ప్రభాకర్,కృష్ణ,పూర్ణలతో పాటు కామేశ్వరరావుబాబాయి,రాజు, వెంకటేశ్వరరావు, వీరరాఘవరావు,దాసుగారు,మునసబు , ఆయన తమ్ముడు, సీతారాముడు,పాతమాజేరు సూరయ్య.సూరయ్య కొడుకు,పాండు,చాది సుబ్బారావు, పొట్టి డాక్టర్, తాళ్లపాలెం ముసలాడు, సాంబయ్య తదితరులు ఈ లోకం విడిచారు.మాజేరులో ఏడేళ్ల వ్యవసాయంలో,నాలుగేళ్ల పోస్ట్ మాస్టర్ ఉద్యోగం, ఐదేళ్ల ట్యూషన్ల లో వీరి సాహచర్యం కలిసింది. వీరందరూ ఏదో సమయంలో కలిశారు. వారి సాహచర్యం మరచిపోలేని విధంగా ముద్రవేసారు. ఆ తరువాత పల్లె జీవితం, ఏపీ వెటరన్ జర్నలిస్టుల యూనియన్ ఏర్పాటు, ఆ కార్యకలాపాలు, రచనావ్యాసంగం మంచి కాలక్షేపంగా మారింది. రాజకీయవార్తల విశ్లేషణ,సాహితీ సమీక్షలు, కధలు,సాంఘిక సమస్యలపై విశ్లేషణ చేస్తూ భువి నుంచి దివికేగిన మిత్రుల జ్ఞాపకాలతో రోజులు గడుస్తున్నాయి. ఏది ఏమైనా నా 70 ఏళ్ల జీవితంలో,32ఏళ్ల జర్నలిస్టు ఉద్యోగ పర్వంలో ఎన్నో మజిలీలు ఎన్నో ఆటుపోట్లు,ఎన్నో అనుభవాలు,మరిన్ని పరిచయాలు తీపి గురుతులుగా మారాయి.

# పాలక ప్రతిపక్షాల గౌరవపార్లమెంట్ సభ్యులకు మరియు రాజ్యసభ సభ్యులకు ఈపీఎఫ్ 95 బాధితులు విన్నపములు




**సందేశం టైమ్స్ ఆంధ్ర/తెలంగాణ:..** నేటి నుండి జరుగుతున్న శీతకాలపార్లమెంట్ సమావేశాలలో ఈపీఎఫ్ 95 పెన్షనర్స కి న్యాయం చేసేందుకు ......!.. గత మూడు దశాబ్దాలుగా నున్న దీర్ఘకాల సమస్యకు పరిష్కార నిమిత్తం పార్లమెంటులో చర్చించి న్యాయం చేయండి.....!.. ఈపీఎఫ్ 95 సభ్యుల ఆందోళన/ఆవేదన..: నవతరం: ఆంధ్ర/తెలంగాణ: సుదీర్ఘముగాచర్చించితక్షణ న్యాయం కోసం ప్రయత్నించండి మానవీయ కోణంలో.....!.. ఆనాటి ప్రధాని కీర్తిశేషులు పీవినరసింహారావుగారి ప్రభుత్వ నిర్ణయంతో అర్ధాంతముగఉద్యోగాలను కోల్పోయిన లక్షలాది మందివాలంటరీ తీసుకున్న దురదృష్టవంతులు నిరుద్యోగులుగా మారి మరి ఇతర ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చక నిస్సహాయితతోదుర్భర జీవితాలను అనుభవిస్తున్న లక్షలాదిమంది ఆవేదన ......!... ఎన్నో ఆశలకు కల్పించి చివరకురిక్తహస్తములతో నిస్సహాయులను చేసి పంపించినఆనాటిప్రభుత్వం " వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న దురదృష్టవంతులు"ఈ వాలంటరీ రిటైర్మెంట్ లేదా పూర్తికాలపదవీ విరమణ చేసిన వారికి ఈపీఎఫ్ 95 పేరుతోఇస్తున్నకనీస పెన్షన్ మినిమం 1000(ఒక వెయ్యి రూపాయలు) రూపాయలు మాత్రమే"లిలిలిఇందులో దురదృష్టవశాత్తు అవగాహన లేక తెలిసో తెలియక కొంతమంది స్వల్ప మొత్తంలో మూడు వేల నుండి పదివేల రూపాయలు లోపు మూడు దశాబ్దాల క్రితం ఫ్యామిలీ పెన్షన్ అమౌంట్ తీసు కున్నవారికిఅదేఅలుసుగా ఈపీఎఫ్ సంస్థ వారు నేడు వారికి ఫ్యామిలీ పెన్షన్ (ఈపీఎఫ్ పెన్షన్ 95) వర్తించదని దశాబ్దాలగ నిరంతరము వినతులనుపలువిధాలుగ పంపిస్తున్నప్పటికీ స్పందించకుండా కాలయాపన చేస్తూ ఇందులో చాలామందికలగర్భంలో కలిసిపోగమరికొందరు నిస్స హాయుతతో వృద్ధాప్యంలో అనారోగ్యాలభారీనా పడిఉసురోమంటుజీవితాలను సాకుతున్నటువంటిపరిస్థితులులేకపోలే దు."ఈపీఎఫ్ 95" వర్తించదనే వార్తనుఇటీవలకొంతమందికి మూడు దశాబ్దాల తరువాత లిఈపీఎఫ్ వారు" తెలియజేయడం నిజముగా మానవత్వానికిమాయన మచ్చ, ప్రజాస్వామ్య వ్యవస్థకు న్యాయానికి ధర్మానికి బాధ్యతలకు తుంగలోకి తొక్కి ,బాధ్యతరాహిత్యానికిపరాకాష్టగాతెలియ జేయు చున్న ది." అయితే ఇలా ఆస్వల్పమొత్తాన్ని తీసుకున్న వారిలో కొద్దిమందికి వన్ ప్లస్ వన్ విధానం అంటే తీసుకున్న అమౌంట్ కు వడ్డీతో సహా చెల్లిస్తే వారికిఅప్పట్లోతక్షణమే లిఈపీఎఫ్ 95 మినిమం పెన్షన్ అమలు చేశారు.వారూపొందుతున్న విషయం విదితమే. ఈదేతరుణంలో కొంతమందికి మాత్రమే మూడు దశాబ్దాల తరువాత ఈ చల్లని చావు కబురు చెప్పినట్లు ఇటీవల కొంతమందికి ఆశతో అనుక్షణం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్న వారికి మీకు అర్హత లేదు అని చెప్పడం ఆందోళనకు, ఆవేదనకు గురి చేయడంతో "ఈపీఎఫ్ వారి బాధ్యత రాహిత్యానికి మరింత కలత చెంది ప్రజా ప్రభుత్వాలలో వ్యవస్థల తీరుకుఇదినిదర్శన మా ...!..అన్న విధముగానున్నది. నేడు చట్టసభలలోకూడాసమస్యల పైన ప్రజల జీవన విధానాల పైన నేడు జరుగుతున్న ప్రభుత్వ విధానాలు ప్రజలకు అందుతున్న సంక్షేమము సుపరిపాలన తదితర అంశముల కంటేకేవలం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకున్నటువంటి విషయాలకు మరియు పాలకుల చెప్పే గ్లోబల్ ప్రచరాలకుమాత్రమే ప్రాధాన్యత నిస్తున్నట్టు తెలియ.జేయిచున్నది. ఒక అత్యున్నత పార్లమెంట్ వ్యవస్థలో ఆనాటి ప్రభుత్వం తీసుకున్న దురదృష్టకర నిర్ణయానికి కట్టుబడి అన్యాయానికి గురి అయిన కనీస పదేళ్లు పనిచేసిన కష్టజీవులు కార్మికులకు వారి కనీస జీవన విధానం ముందుకు సాగేందుకుఇవ్వ వలసినటువంటిపెన్షన్ కోసం కూడమూడుదశాబ్దాలుగ పాలకులు నిర్ణయించిన్యాయం చేయక పోవడం అందుకు పాలకపక్షాలతో సహా ప్రతిపక్షాలకుకూడా బాధ్యత లేదా.....!.వారి స్వప్రయోజనలు వారి వారి రాజకీయ పార్టీల మనుగడ కోసం కేటాయించే సమయములో కొంత శాతమైనప్రజా సమస్యలపై దృష్టి సారించి దీర్ఘకాల న్యాయమైన సమస్యలపై చర్చించిన సందర్భాలు లేకపోవడం చోషనీయం. రాజకీయ ప్రముఖులు కనీస పదవి ఐదేండ్లు చేస్తే వారు ఎన్నో రాయితీలను పొందుతున్నారు వారికి కాలానుగుణంగా రైతులను పెన్షన్లనుపెంపొందించు కుంటూనే ఉన్నారు. అది కేవలం సేవ వృత్తితో ప్రజలకు సేవ చేయాలని వచ్చే ఆర్థిక పరిపుష్టి కలిగిన ప్రముఖులు మాత్రమే నేడు చట్ట సభలోకి రాగలుగు తున్నారు. రాజకీయ నాయకులకు ఐదేండ్ల పదవీకాలం పూర్తి చేస్తే అనేక రాయితీలు, పెన్షన్ తదితర పొందుతున్న నేటి పరిస్థితులలో మూడు దశాబ్దాల క్రితం అన్యాయానికి గురిగైపోయినలక్షలాదిమందికి పట్టెడుఅన్నం కొట్టుకునేందుకు గుడ్డకూడ ఇవ్వలేని పరిస్థితిలో నేటి భారత ప్రభుత్వం ఉంది అని చెప్పుకోవడానికి బాధ కలుగుతుంది. ఈ నిర్ణయం తీసుకున్నప్పుడు ఆనాడుప్రతిపక్షముగానేటి పాలక పక్షమే వ్యవహరించి కీర్తిశేషులు గౌరవనీయులు వాజ్ పాయ్ గారు నాడు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. వారు సభలో ఎంతో ఆందోళన చెంది కన్నీరు పెట్టు కున్నటువంటి పరిస్థితులు కూడా ఉన్నవి అని చూసాము విన్నాము. తదనంతరం ప్రధానిగాకూడా ఉండి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు కన్నీరు పెట్టుకొని అన్యాయం చేశారు లక్షలాదిమందికనిచెప్పిన గౌరవనీయులు తదనంతరం తన పదవీకాలంలో మాత్రం దానికి న్యాయం చేయలేదు.అభివృద్ధి భారత్ అంటే ఇదేనా. నాలుగు భవనాలు 10 రోడ్లు, ఒక 100 హై స్పీడ్ ట్రైన్లు(వందేమాతరం ట్రైన్స్)రోడ్లువేసుకుంటూపోతే విమానాలు ప్రయాణం పెరిగి నంతమాత్రానదేశంలోపేదరికం పోయి సామాన్యులు మధ్యతరగతి వారు ఆనందంగాఉన్నట్లుభావించడంతగున. ప్రజాధనంతో నడుస్తున్న ప్రజా ప్రభుత్వాలు కనీసం సభలలో ప్రజల కోసం చర్చించే ఆలోచన చేసి ఆ సభ సమయములో అధిక శాతం సమయాన్ని రాజకీయాలకతీతంగా పాలక ప్రతిపక్షసభ్యులుకనీసం మానవీయ కోణంలోనైన దీర్ఘకాల సమస్యలపైదృష్టి సారిస్తారని ఆశిస్తూ,ఈ చిన్న న్యాయమైన సమస్యకు తక్షణ పరిష్కారం కనుగొని ప్రతి ఒక్కరికీ ఈపీఎఫ్ పెన్షన్ 10 సంవత్సరములు అర్హత కలిగిన వారికి/వాలంటరీ తీసుకున్న వారికి, నేటి కాలమాన పరిస్థితులలో న్యాయబద్ధమైనఅమౌంటును అమలు చేసేందుకు తక్షణ చర్యలు ప్రభుత్వం చేపట్టే విధంగా సభలో నిర్ణయించి వ్యవస్థల ద్వారా తక్షణ చిన్నపాటి సమస్యలను న్యాయబద్ధంగా పరిష్కరించి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా తగు చర్యలు తీసుకుంటారని ఆశతో ఎదురుచూస్తున్న వృద్ధ నిస్సహాయకులు తక్షణసహాయము అందిస్తారని ఆశిస్తున్న ఈపీఎఫ్ పెన్షన్ అందుతున్న అందుకు అర్హత కలిగి కొద్దిపాటి కారణాలతో నేటికీ కూడా కనీస పెన్షన్ కూడా పొందలేని అభాగ్యులు అందరూ ఆవేదనతో మీడియాకు తెలియజేసిన వివరములు. ఆశిద్దాం సామాజిక న్యాయం లో భాగముగా కష్టపడి నష్టపోయి నాటి ప్రభుత్వ విధానాలకు కట్టుబడి నిర్ణయానికి కట్టుబడి నష్టపోయి తమ జీవితాలను కష్టాలకడిలోఒడ్డుకుచేరీ వచ్చిచివరి అంకమూలో నున్నవారికిప్రజాప్రభుత్వం సముషితమైనన్యాయమైన నిర్ణయం తీసుకొని న్యాయం చేస్తుందని ఆశిద్దాం.

# వట్పల్లి మండలంలో నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతం



**సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ు డిసెంబర్ 1** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలో రెండో రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయింది. సర్పంచ్ పదవులకు 47 మంది, వార్డు సభ్యుల స్థానాలకు 156 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాలను జోగిపేట సీఐ అనిల్ కుమార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎస్సై లవకుమార్ పోలీసు సిబ్బందితో కలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. ఎన్నికలప్రక్రియ అంతటా శాంతి భద్రతలు కొనసాగడంతో నామినేషన్ల స్వీకరణ ఎటువంటి ఇబ్బందులు లేకుండానే సాగింది.

# మర్వేల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు





**సందేశం టైమ్స్ : సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ు డిసెంబర్ 1** సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. మర్వేల్లి గ్రామానికి చెందిన అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీల తరఫున సర్పంచ్ పదవితో పాటు వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్, టీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు నామినేషన్ కేంద్రానికి తరలివచ్చి తమ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగినట్లు అధికారులు తెలిపారు.



# పెద్దారెడ్డిపేట సర్పంచ్‌గా తలారి మొగులమ్మ నామినేషన్



**సందేశం టైమ్స్ : అందోల్ నియోజకవర్గ ప్రతినిధి డిసెంబర్ 1** సంగారెడ్డి జిల్లాలో పంచాయతీ ఎన్నికల రెండో విడత నామినేషన్ ప్రక్రియ ఆదివారం ప్రారంభమైంది. క్లస్టర్ వారీగా విడుదల చేసిన నోటిఫికేషన్, ఓటర్ జాబితా అనంతరం మూడు రోజుల పాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేట గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున సర్పంచ్ పదవికి తలారి మొగులమ్మ నామినేషన్ దాఖలు చేశారు. సర్పంచ్ తో పాటు గ్రామంలోని వార్డు సభ్యులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు కూడా తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భం తలారి అంజయ్య సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు.

# సాయిపేట గ్రామ పంచాయతీ సర్పంచ్ స్థానానికి నామినేషన్



**సందేశం టైమ్స్ : సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి డిసెంబర్ 1** సంగారెడ్డి జిల్ల వట్పల్లి మండల కేంద్రంలో నామినేషన్ల స్వీకరణ రెండో రోజు ఉత్సాహంగా కొనసాగింది. సాయిపేట గ్రామానికి చెందిన కర్చెల్ల జయశ్రీ %ు% అశోక్ భారతీయ జనతా పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్లు దాఖలు చేశారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times3-82, Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508206Gmail : sandeshamtimes@gmail.comWebsite: https://sandeshamtimes.comPublisher : MADDINENI NAGESWARA RAOAddress104, HILLS APARTMENT, Press (Name & Address)SUNDAY PRINTING PRESS3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH-522006